ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ లి॥
డా॥ ఆనంట లక్ష్మీపతి, బి.ఎ.ఎం.బి.సి.ఎం.
భిషగ్రత్నగారిచే స్థాపించబడినది.
శాస్త్రీయమైన ఔషధములకు పుట్టినిల్లు.
చ్యవనప్రాశ, సిద్ధమకరధ్వజము,
తక్షుసుమాకరములను వాడి చూడుడు.
మలబద్ధమునకు, మా ధాన్యకాది లేహ్యం
చాల మంచిది. మేనేజరు,
48, హారిస్‌రోడ్, మౌంట్‌రోడ్, మద్రాసు.
ప్రస్తుతము
సర్కస్‌మైదానం-గవర్నరు సేట, బెజవాడ.

ఆయుర్వేద వైద్యులకు
మంచి సదుపాయములు, కమీషను
పద్ధతులు గలవు.
22 సం॥ అనుభవం. నమ్మకమైన గుణవంతము
లైన సమస్త ఆయుర్వేద ఔషధములు
దొరుకును.
అన్నిచోట్ల ఏజంట్లు కావలయును.
చరకోత్తమము 5, అగ్రహారం, గుంటూరు.
ఏజంట్లు.
ఒంగోలు - యూనియన్ మెడికల్ స్టోర్స్,
కర్నూలు - నేషనల్ మెడికల్ హాల్.

సులభమార్గము
దగ్గు, ఆయాసము
నివారించుకొనుటకు
కాశ్మీర్
ఒకటే
అన్నిచోట్ల దొరుకును.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

ప్రకటన

సూర్యమనంబరు నూలులో జరీభుగడి
చీరలు, కలరువారి, రకరకాలుగా 3 అం॥ నుండి
అం॥ వెడల్పు నవీన బార్డర్లు గలవి 5 గజ॥ నుంచి
6, 7 గజ॥ పొడుగుగల చీరలు గ్యారంటీ రంగులతో
అం॥ కూ. 2-8-0 మొదలు కూ. 3-8-0 లో గలవు
పిల్లలు, జరీ బార్డర్లు గజం కూ. 3-8-0 మొదలు
కూ. 6-0-0 వరకు గలవు. ఒకదఫా పరీక్షించి చూడండి.
ఆర్డరులో 25% అడ్వాన్సు పంపవలెను.
లింగిచెట్టి, జవళివ్యాపారి, కోయంబత్తూరు.
C. LINGI CHETTY.

మదనకామేశ్వరలేహ్యం
WONDER MADAN KAMESWAR LEHYAM
సౌహము, నీరసము, నిద్రమత్తు, తక్కి
పట్టము, అకాల వీర్యము హరించి
మిక్కిలి వ్యభిచారిని, బలమును
ధాతుపుష్టిని కలిగించును 2 డబ్బీల
చాలును. 20 మలబుల డబ్బీ
రు. 1/12. వి. పి. రు. 0-9-0
శ్యాలలాను ఉచితము.
పి. వి. ఏ. అండ్ కంపెని.
ఆయుర్వేదసనూజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా.

జమున
మూలికామలం
పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జి, కర్పాస్,
చర్మ, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, రక్త
గడ్డలు, మొదలగు సమస్తచర్మవ్యాధులకు
మాన్పును. జమున అన్నిచోట్ల దొరుకును.
పెద్ద డబ్బి 12 ఆ॥ చిన్న డబ్బి 2½ ఆ॥
పిశె కెమికల్ వర్క్సు, గుంతకల్.
ముద్రాసు ఏజంట్లు:-మెసర్సు: అలయిడ్ ట్రేడ్ ఏజన్సీస్,
త్యాగరాయనగరు, మద్రాసు.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి
కుష్టు - సుఖ - చర్మ బొల్లి -
ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్స
రముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధు
లకు మొట్టమొదట చికిత్స కనిపెట్టి, వేనకు వేల
రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టరు॥
గోపాలపురము, (వయా) తణుకు, తూ॥గో॥

పటుత్వము, ధాతుపుష్టి శక్తి నొసంగు
టలో 63 సం॥నుండి జగద్విఖ్యాతి
గాంచిన ఆశంకనిగ్రహమాత్రలు వాడు
డు. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/-
ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజంట్లు:-శ్రీనివాస మెడికల్ స్టోర్సు,
సార్కుకోడ్డు, బెజవాడ
తాతా జాలయ్య పెట్టి,
జనరల్ మర్చెంటు, ఒంగోలు.

"లివరెక్స్"
పిల్లల కడుపులో పిల్లవ్యాధికి

అనాథరక్షణ

[కథ]

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

1

ఇందిరకు పట్నం నిండా స్నేహితులే. వాళ్లల్లో నేనూ ఒకణ్ణనుకోండి. కాని నే నెరిగినంత బాగా ఇందిరని మరెవ్వరూ ఎరగరని నా నమ్మకం. ఇందిరకు కాస్తో కూస్తో పిచ్చి ఉందని తెలుసుకున్నవాణ్ణి నే నొక్కణ్ణే!

ఇందిర ఇంటర్మీడియేట్ పాసయింది. ఆమె కింకా పెళ్లి కాలేదు, ఇక కాదు.

వాళ్ల అమ్మ నాన్న ఇందిర నింటికి రానివ్వరు. ఇందిర తన ఎత్తు గనం పోసినా పోదుకూడానూ.

అమ్మదగ్గిరికీ, నాన్నదగ్గిరికీ పెళ్లిలిసిన అవసరం లే దందిరకు. ఇందిరపితండ్రి కొడుకు సోమయాజులు ఆబోగంవాళ్లమ్మాయిని పెళ్లాడి, ఉద్యోగం చేస్తూ పట్నంలోనే ఉన్నాడు. ఆ పెళ్లిని అందరికంటె ముందుగా రెండుచేతులూ ఎత్తి ఆశీర్వదించినది ఇందిరే!

సోమయాజులుగారిల్లు కేంద్రంగా పెట్టుకుని ఇందిర పరిభ్రమిస్తూ ఉంటుంది.

నవమస్థానంలో కొబోలు శనో ఏదో ఉండటంమూలాన ఇందిర ఇతర్ల కష్టాలు చూసి భరించలేదు. ఓ మాటసలహాగాని, యథాశక్తిచాకిరిగాని, ఎవరిదగ్గిర్నించన్నా తీసుకుని ఓ అయిదురూపాయలనోటుగాని అనాథల కివ్వకుండా ఇందిర రోజు గడపలేదు.

నా కిందిరపరిచయం ఎట్లా అయిందో చెప్పటానికి కొంచెం సిగ్గుగా ఉంది...

"ఇందిరకంటె సులభంగా చేతి కందే మనిషి ఉండబోదు" అని ఓ స్నేహితుడు హెచ్చరించాడు.

"డబ్బుమాట?" అన్నాను, కాస్త జాగర్త మనిషిని గనక.

నా స్నేహితుడు నవ్వి, "ఇందిర ఎట్లా నైనా డబ్బు వొదిలిస్తుంది — పరిచయం కూడా అక్కర్లేదు, మొహం ఎరిక ఉంటేనే చాలు ... అయితే ఎన్నడూ సొంతాని కని అడగదు—ఎప్పుడూ లోకోపకారార్థమే!"

ఇందిరతో పరిచయం అయింతరవాత నా స్నేహితుడికి ఊహాశక్తి లేదని తెలుసుకున్నాను. అతను నాకు ఇందిర ఆడతనం ఆశ చూపాడుగాని, అస లామనిషి చెయ్యి పరపాలవిలవ చేస్తుంది. ఇందిర మొగవాడే అయినా ఆమనిషి నెరగటం ఓ అద్భుతమైన అనుభవమే.

ఇందిర అమూల్యమైన మనిషి.

ఆమె ఆడతనంలోకి వెళ్లలేదని కాదు-వెళ్లాను, పరిచయమైన కొద్దిరోజులకే ఇద్దరమూ కలిసి అట్లా సినిమాకు వెళ్లి అటునించి నాగదికి తీసుకెళ్లాను. పన్నెండింటి దాకా ఇందిర నాకు అందరికష్టాలూ చెప్పి, పొద్దుపోయింది వెళతా నన్నది.

నేను వొద్దన్నాను, అర్రాత్రికి నాగదిలో ఉండిపొమ్మన్నాను. ఎరికన్నా తెలిస్తే ఏమన్నా అనుకోరా అన్నది. వాళ్లనుకోవటం అబద్ధం చెయ్యటం దేని కన్నాను.

ఇందిర కొంచెం ఆలోచించి తనమీద నాకు ప్రేమ అనడిగింది. ఎందుకంటే నేను ప్రేమఉన్నట్టు కనిపించలే నన్నది.

నాకు ప్రేమలో నమ్మకం లే దన్నాను.

ఇందిర మొహం చాటంతి అయింది. ఆమె చెల్లెప్రయత్నం మాని, మళ్లీ కుర్చీలో కూచుంటూ నాకు ప్రేమ ఏమిటో చెబుతా నన్నది. అని చెప్పింది.

శ్రీనివాసరావని ఓబ్బాయి. తనకన్న ఒక్కవేడాదే పెద్ద. మెడ్రాసులో చదివేవాడు. వాళ్లు చాలా భాగ్యవంతులు. సీనుకు చాలా చిన్నతనంలోనే పెళ్లిఅయింది. పట్నంలో అడ్డమైన స్నేహితుల్నందర్నీ దగ్గిరికి తీసి డబ్బుతగలేసేవాడు. ఎవరికీ కాదనలేదు. అతన్ని ఉద్ధరించే ఉద్దేశంతో తను అతనిసాహచర్యం ప్రారంభించి అతనికి గార్డియన్ అయింది.

మగవాడికీ ఆడదానికీ సాహచర్యం అయిన తరవాత అది ప్రేమగా పరిణమించకుండా ఎట్లా ఉంటుంది? అందులో సీను తనని గాఢంగా ప్రేమించా డని తనకు మొదటనే తెలిసిపోయింది. అయితే సీను వొట్టిపేక కానటంవల్ల భయపడ్డాడు. అతని అవస్థ మాత్రేక తనే అతన్ని ప్రోత్సహించింది.

సీను తనని ఎట్లా ప్రేమించాడో వర్ణిస్తే తీరదు. అతని కింకో ప్రపంచమే లేదు. పదివేవాడు కాడు. నాలోపం చదువుపాడు చేసుకోకు అని సలహా చెప్పటంకూడా ఎంత క్రూరం!... ఆ ప్రేమలో పడిపోయి సీను తన కష్టసుఖాలుకూడా విచారించేవాడు కాడు. కాని తను అతని ప్రేమకోసం ఎన్నికష్టాలైనా పడింది.

ఇ కోలేమాసా ఏమిటంటే, సీను ఇంత ప్రేమలోనూ తనతో వొందసార్లు రోజూ పోట్లాడేవాడు. తన ప్రతిచూపునూ, మాటనూ విమర్శించి తన కతనిమీద ప్రేమ లేదని తేల్చేవాడు. వొట్టి పసిపిల్లవాడి వలె!

ఇంక సీను అసూయ చెప్పటానికి వీల్లేదు. తన ఇతరస్నేహితులు, నాబోటివా ళ్లూ టార్నా, ఖీవా ళ్లందరూ తనప్రేమను పంచుకుంటున్నా రని దెప్పేవాడు. అతనికి తన తప్ప ప్రపంచంలో ఆడదే లేదు. తనకూ అతను తప్ప ఇంకోమగాడే లేనట్టుండేది. కాని యథార్థంగా ఉన్నవాళ్లతో విరోధం తెచ్చిపెట్టుకుంటామా, చెప్పండి!...

ఈ సీనుప్రణయకథను ఇందిర ఎంతో ఉత్సాహంతో పూర్తిగా గంటసేపు వర్ణించింది. నే నడ్డుపడకపోతే ఈకథ తెల్లార్లూ నడిచేట్టు కనిపించింది.

"ఏమో...ఇటువంటి ప్రేమలో నాకు విశ్వాసం లేదు...మీ సీను వొట్టి స్వార్థపరుడల్లే ఉన్నాడు. నే నింతసేపూ చిన్నకథలో సీను అసేవాడికి గల ఆత్మప్రియత్వం ఓటి కనిపిస్తున్నదిగాని—" అనిప్రారంభించాను.

"అయ్యో! నన్న నేమాటలన్నీ అని కళ్లనీళ్లు పెట్టుకునేవాడండీ!...సీనుహృదయం నేను బాగా ఎరుగుదును!" అన్న దందిర.

"అదృష్టవశాత్తూ నాకుప్రేమంటే ఏమిటో తెలీదు. కాని ఎప్పు డాడదాన్ని ముద్దుపెట్టుకోబుద్ధి అయేదీ నాకు తెలుసు... ఇప్పుడు నిన్ను ముద్దుపెట్టుకోబుద్ధి అవుతున్నది. నువ్వీ కథంతా కాస్సేపు కట్టిపెడితే—"

2

ఇందిరతో ప్రణయం నడపటంకంటె సులభమైనవిషయం లేదు. కామాన్ని ఆకలిదప్పుల లెక్కకు తెచ్చింది నా కొక్క ఇందిరే కనిపిస్తున్నది.

అనేకసందర్భాలకి చప్పున వశమయిందిగదా అని ఇందిర వొట్టి పీటి నడవటం తప్పేమో అనుకుంటాను. ఇందిర వెకిలిమనిషి కాదు. ఇతరులల్లే తనదగ్గిర ఏదో దాచుకోదగిన సుల్లే ఉన్నట్టు నటించదు; మనస్సు చప్పున ఇచ్చేస్తుంది—మన స్సిచ్చి శరీరం దాచుకోదు...ప్రపంచంచేత తప్పు పట్టించుకోకుండా ప్రవర్తిస్తూ వెకిలితనం పెళ్లగక్కే వాళ్లు చాలామంది ఉన్నారు.

ఇందిరని నేనెప్పుడూ ఏమీ అనను, విమర్శించను; ఇందిర కేమీ బోధించను, ఉపదేశించను; ఇందిరను లేలిక చేసి మాడను, అన్యాయం చెయ్యను.

ఇందిరను అన్యాయం చేసినవాడు పురుషులపడి పోతాడు.

అయితే నేను ఇందిరని ఆరాధించలేదు, ఆమెను గురించి కలలు కనలేదు, ఆవిడ చుట్టూ గగనసౌధాలు కట్టలేదు.

ఈపనులు చెయ్యలేకపోవటం పెద్ద తప్పుగా నాకు తోచలేదు.

ఈనాటి సంస్కారం — తెలుగువాళ్ల సంస్కారం—ఇందిరకంటె ఉత్తమమైన మనిషి నివ్వలేదని నేను గట్టిగా నమ్ముతాను.

"ఏమో...ఇటువంటి ప్రేమలో నాకు విశ్వాసం లేదు...మీ సీను వొట్టి స్వార్థపరుడల్లే ఉన్నాడు. నే నింతసేపూ చిన్నకథలో సీను అసేవాడికి గల ఆత్మప్రియత్వం ఓటి కనిపిస్తున్నదిగాని—" అనిప్రారంభించాను.

"అయ్యో! నన్న నేమాటలన్నీ అని కళ్లనీళ్లు పెట్టుకునేవాడండీ!...సీనుహృదయం నేను బాగా ఎరుగుదును!" అన్న దందిర.

"అదృష్టవశాత్తూ నాకుప్రేమంటే ఏమిటో తెలీదు. కాని ఎప్పు డాడదాన్ని ముద్దుపెట్టుకోబుద్ధి అయేదీ నాకు తెలుసు... ఇప్పుడు నిన్ను ముద్దుపెట్టుకోబుద్ధి అవుతున్నది. నువ్వీ కథంతా కాస్సేపు కట్టిపెడితే—"

2

ఇందిరతో ప్రణయం నడపటంకంటె సులభమైనవిషయం లేదు. కామాన్ని ఆకలిదప్పుల లెక్కకు తెచ్చింది నా కొక్క ఇందిరే కనిపిస్తున్నది.

అనేకసందర్భాలకి చప్పున వశమయిందిగదా అని ఇందిర వొట్టి పీటి నడవటం తప్పేమో అనుకుంటాను. ఇందిర వెకిలిమనిషి కాదు. ఇతరులల్లే తనదగ్గిర ఏదో దాచుకోదగిన సుల్లే ఉన్నట్టు నటించదు; మనస్సు చప్పున ఇచ్చేస్తుంది—మన స్సిచ్చి శరీరం దాచుకోదు...ప్రపంచంచేత తప్పు పట్టించుకోకుండా ప్రవర్తిస్తూ వెకిలితనం పెళ్లగక్కే వాళ్లు చాలామంది ఉన్నారు.

ఇందిరని నేనెప్పుడూ ఏమీ అనను, విమర్శించను; ఇందిర కేమీ బోధించను, ఉపదేశించను; ఇందిరను లేలిక చేసి మాడను, అన్యాయం చెయ్యను.

ఇందిరను అన్యాయం చేసినవాడు పురుషులపడి పోతాడు.

అయితే నేను ఇందిరని ఆరాధించలేదు, ఆమెను గురించి కలలు కనలేదు, ఆవిడ చుట్టూ గగనసౌధాలు కట్టలేదు.

ఈపనులు చెయ్యలేకపోవటం పెద్ద తప్పుగా నాకు తోచలేదు.

ఈనాటి సంస్కారం — తెలుగువాళ్ల సంస్కారం—ఇందిరకంటె ఉత్తమమైన మనిషి నివ్వలేదని నేను గట్టిగా నమ్ముతాను.

ఇందిరకూ నాకూ ఏదో ఉందని తెలియంగానే కొందరుమూఢులు మారంకు ప్రచారంచేసి మాకేదో అపఖ్యాతి తేవాలని చూశారు. మారంకు గోప్యంగా ఉంచటానికి నేనెటువంటిప్రయత్నమూ చెయ్యలేదని వా ళ్లెరగరు.

మరికొందరు మూఢులు — ఇందిరతో సంబంధం ఉన్నవాళ్లు-నన్నుచూసి అసూయపడాలనికూడా చూశారు. . .ఇందిర ప్రచారంచేస్తున్న ఉత్తమజాతిసంస్కారంవాళ్లకే కోశానా అరగలేదు, పాపం!

నామటుకు నాకు అసూయలో ఏమీ విశ్వాసంలేదు...అది జీవశక్తిని దుర్వ్యయం చెయ్యటమేగాని మరోటి కాదు.

అపఖ్యాతికి వెరవక, అసూయలో విశ్వాసం లేనివాణ్ణి ఎవరేం చెయ్యగలరూ? ...మమ్మల్ని గురించిన అల్లరి దానంతట అదే సద్దుమణిగింది.

నేను ముఖ్యంగా కోరింది ఇందిర శరీరం కాదు — ఇందిర స్నేహం. దాన్నెవ్వరూ అడ్డలేకపోయినారు.

ఆడపాదడపా అయిదు రూపాయల నోట్లిచ్చుకుని ఇందిరద్వారా అడ్డమైన వాళ్లనూ ఆదుకుంటూ ఇందిరస్నేహితానికి పాత్రు ణ్ణయినాను.

3

ఓరోజున ఇందిరవెంట సీను మా గదికొచ్చాడు. తనకూ ఇందిరకూ ఏమీసంబంధంలేనట్లు ప్రవర్తించటానికి అతను పడే పాట్లు చూసి అతను సీనే నని పోల్చుకోలేకపోయాను.

ఇందిర సీను మొహంమీదినించి కళ్లు తియ్యలేకుండా ఉంది — నాతో మాట్లాడే టప్పుడుకూడా.

"ఈయనే శ్రీనివాసరావు" అన్నదిందిర.

"నేనట్లాగే అనుకున్నాను!" అన్నాను.

"కాకినాడలో మంచిపేరుగల స్లీడరు. పేలకి అయిదారువొందలు సంపాయిస్తాడు నిష్టేపంగా!"

ఈమాట శుద్ధఅబద్ధంగా కనిపించింది. అతను స్లీడరీ-మందలు పెట్టి ఏరెండుమూడేళ్లు తప్ప అయిఉండడు. అతను వయసులో నాకంటె అధమం ఏడెనిమిదేళ్లు చిన్నవాడ్లే కనిపించాడు. అతను కాకినాట్లో, ఈరోజుల్లో, అయిదారొందలు సంపాయిస్తున్నాడంటే ఎట్లా నమ్మటం?

కాని సీను ఇందిరకు ఎదురుచెప్పలేదు; నాకు సీనును చూస్తే అసహ్యంవేసింది. అతనికిమటుకు నామీద అనుమానం కలిగినట్టులేదు. అతన్ని ఇందిర కళ్లతో అంత ప్రత్యక్షంగా ఆరాధిస్తుంటే నాలో ఏవికారమూ లేకపోవటం అతనికి నమ్మకం ఇచ్చి ఊంటుంది.

నాలో కొంత వికారం కలక్కపోలేదు. ఇందిర నన్నే అట్లా కళ్లతో ఆరాధిస్తే నేను ఆమె నెప్పుడో మార్చిఉండేవాణ్ణి—అధమం కృతజ్ఞతఅయినా ప్రకటించి ఉండేవాణ్ణి. అతని మొహంలో అటువంటి కృతజ్ఞత ఏమీ కనిపించలేదు.

ఇందిర తన ఆరాధిస్తుంటే సీను తన స్వార్థంగురించి ఏదో ఆలోచిస్తున్నాడు!

సీను మనస్సులో ఏదో క్షోభఉన్నట్టు కనిపించింది. అయితే ఆక్షోభకూ ఇందిరకూ ఏమీసంబంధం ఉన్నట్టులేదు...

రెండుమూడురోజులు ఇందిర నాకగపించలేదు ... ఓరోజురాత్రి పోద్దుపోయి నాగదికి వచ్చి పరధ్యానంగా కూచున్నది.

"సీను వెళ్లాడా?" అన్నాను.

"పాపం...వెళ్లాడు!" అన్నది.

పాపానికి కారణం అడిగాడు.

"బోలెడంత ఆస్తి... లక్షణంగా బోలెడంత సంపాయిస్తాడు...కాని సీనుకు ఇంటో సౌఖ్యం లేదు. రంధంటి పెళ్లాం. కాని ఆ మనిషికి హృదయం లేదు. సీనుది చాలా సుకుమారమైన హృదయం... ఆ మనిషి తన కెంత గొప్ప మొగుడు— ఎంత మంచి మొగుడు దొరికాడ్లో తెలీక ఆతని హృదయాన్ని నూరులుపెట్టి గుచ్చుతుంది...సీను బాధపడతాడు, కాని ఇతర్లని బాధపెట్టలేడు...అది చూసి ఆవిడ నానాటికి విజృంభించింది... పైగా అత్తగారుకూడా ఇంటోనే ఉంటుంది తల్లీ కూతురూ ఏకమై ఆ తని మనస్సు శాంతి లేకుండా చేస్తున్నారు" అని చెప్పిందిందిర.

"ఇద్ద రాడవాళ్లని అదుపు చెయ్యలేని వాణ్ణిగురించి మనం విచారించి ఏంలాభం?"

"అతను అదుపు చెయ్యగలిగితే మనం విచారించనే అక్కర్లేదుగా!" అన్నది ఇంద.

ఈముక్క నాకు తట్టనే లేదు.

"విచారించి ఏ చేస్తావు?" అన్నాను.

"అదే ఆలోచిస్తున్నాను" అన్నది.

ఇందిరలో అనాథశరణబుద్ధి తలెత్తింది. ఇటువంటప్పుడే ఇందిరని ముద్దుపెట్టుకో బుద్ధి యేది...కాని ఇవాళ నేను ఇందిరకు పరాయివాణ్ణి... ఏదీ? సీను వల్లి ఇంకా మూడుగంటలైనా కాందే!

నేను వెనక్కు తిగ్గాను.

ఇందిర నా గదిలో ఇంకోపక్క పరుచుకు పడుకుంది. ఎక్కువసేపు ఏదో ఆలోచనలో ఉండి నన్నాలే పలకరించలేదు.

అకస్మాత్తుగా అర్ధరాత్రి రెండుగంటల వేళ "నావంటిది కొంపలో వెల్లా ర్లుంటే నా?" అని అడిగింది.

నేను నిద్రమత్తుగా "ఏ కొంపలో" అన్నాను.

"సీనుకొంపలోనే" అన్నది.

"బాగానే ఉన్నా గాని నీవంటిది ప్రపంచంలో ఇంకోటి లేదు. అది మరవద్దు" అని సలహా ఇచ్చాను.

4

ఇందిర నా సలహా పాటించలేదు. కాకినాడకు ప్రయాణం కట్టింది. ఆపటం నా శక్యం కాలేదు.

కాకినాడ వెళ్లిన మర్నాడు ఇందిర నాకో ఉత్తరం రాసింది, సీను కాపరం బాగు చెయ్యాలనే ఇందిర దీక్ష తప్ప ఆ ఉత్తరంలో ఏమీ విశేషాలు లేవు. ఇంకో నాలుగైదు రోజుల్లో గాని అక్కడి విషయాలు విపులంగా రాయదని రెండో ఉత్తరంకోసం ఎదురుచూస్తుండగా ఇంతలో ఇందిరే తిరిగి వచ్చింది.

మనిషి చిక్కిపోయి, పాలిపోయినట్టుగా ఉంది.

"వెళ్లి నపని అయిందా?...సీను కాపరం చక్కబెట్టి వచ్చావా?" అన్నాను.

"వెళ్లినపని అయింది...ఇప్పుడు సీనుగారింటో అంతా కులాసాగానే ఉన్నారు," అన్నది.

మరి ఇందిర ఉత్సాహం వెల్లో ఎక్కడ పారేసుకుందో!

ఆమాట అనేటప్పటికి ఇందిర నాకొమ్ములో మొహం దూర్చి ఏడవటం మొదలుపెట్టింది.

ఏడవటం మాని ఏం జరిగిందో చెప్పకపోతే ఇప్పుడే, దొరికినబండికి కాకినాడవెళ్లి శ్రీనివాసరావు మక్కెలు విరగ్గొట్టి వస్తానన్నాను.

ఇందిర జరిగిందంతా చెప్పింది. విషయం ఇదీ.

సీను భార్య కలుసిచ్చాడు. కొందరు కొందరు ఆడదాని శరీరాన్ని తమ ఆత్మాభిమానంతో కొనుక్కుంటారు. సీను అటువంటి పనేచేశాడు.

సీనుభార్య అసలే ధనికులబిడ్డ. అహంకారాతి శయానికి లోటులేదు. మొగుడికి తన బంధంతప్ప ఇంకేమీ ఉండరాదని తీర్తానించుకుంది. అవతలి మనిషి మనసు నొప్పించటానికి ఆవిడకు అభ్యంతరంలేదు సరేకదా నొప్పించే విద్యలోకూడా ఆరితేరింది.

ఇందులో ఆవిడకి శిక్షణ ఇచ్చినమనిషి సీను అత్తగారు.

సీను సుకుమారహృదయుడనే దానికేమీ సందేహం లేదు. పరకని హృదయం అగత్యం కలిగినవ్వన్నా ముక్కు పుటాలు బిగించి రంకె వెయ్యలేడు.

సీను తమ యిష్టానుసారం ప్రవర్తించనప్పుడల్లా తల్లికూతుళ్లిద్దరూ ఢిమాండు పోట్లాడుకుని రెండుచేపుల్నించి సీనును నానాసూటులూ అనేవాళ్లు.

సీను ఇద్దర్నీ చెరో మొట్టికాయా నెయ్యక ఇంటోనించి లేచి పొయ్యేవాడు.

ఒక్కరోజు సీను ఇంటి కొచ్చేటప్పటికి ఇంటోవంటా తంటా ఉండేదికాదు.

సీను హోటలుకెళ్లి భోంచేసేవాడు.

నిత్యయూ ఇదేవరస. కాపరానికి బ్రాహ్మలూ, సంపన్నులూ కాని, ఎంత అలగా కాపరంకూడా ఒకప్పుడు కాకపోతే ఒకప్పుడున్నా బాగుంటుంది. ఈకాపరం దాని కన్నా అన్యాయం.

ఇందిర దిగగానే ఇంటోఆడవాళ్లకామె ఎవరో తెలీదు. సీను ఇందిరపేరైనా పెళ్లాం దగ్గిర ఎన్నడూ ఎత్తలేదు. దాచాడు!

ఇందిర సీనుకు చాలా సలహా లిచ్చింది. అత్తగార్ని పలకెయ్యమన్నది.

ఇంటో ఆడవాళ్లకు డబ్బు అందనివ్వొద్దన్నది.

తల్లికూతుళ్లు పోట్లాడుకునేటప్పుడు పారిపోవద్దన్నది. అది అతనిమీద వాళ్లు ఆయుధంకింద ఉపయోగిస్తున్నారన్నది.

సీను అన్నింటికీ,"నీకు తెలీదిందిరా!"అని సమాధానం ఇచ్చాడు.

"అసలు నువ్విప్పుడెందు కొచ్చావు?" అన్నాడు.

ఇందిర వినిపించుకోలేదు. రెండురోజుల పాటు అతని దగ్గిర ఉన్నడబ్బంతా తన దగ్గిరే ఉంచింది. ఇంటి ఖర్చుకు తనేలెక్క పెట్టిఇచ్చింది

"నాభార్యకావాలన్నది పదిరూపాయలియ్యి!" అని సీను అడిగితే ఇందిర ఖచ్చితంగా లేవన్నది.

ఆరోజు కొంపలో రాగాలూ పెడబొబ్బలూ ఎక్కువయినై. ఇంటో నిప్పు రాజెయ్యలేదు.

ఎవతోవచ్చి నాకాపరం చెడగొట్టుతున్నదో అని సీను పెళ్లాం పెడబొబ్బలు పెట్టేడ్డి.

సీను కొంపలో లేకుండా మాయమైనాడు.

ఇందిర సీను పెళ్లాంతో ఖచ్చితంగా చెప్పేసింది:

"ఈశమభేదాలు నాదగ్గిర సాగవు. ఈ సీనును సరిగా చూసేదాకా నేను వెళ్లను. సీనుమీద నీకెంత హక్కుందో నాకూ అంత హక్కుంది—కావలిస్తే ఇంకా ఎక్కువే వుంది!"

మర్నాడు కొంపలో మార్పుకలిగింది. సీను భార్యా అత్తగారూ ఉదయం లేచిందిలగాయతు ఎంతో సఖ్యతగా ఉండడమే గాక సీనుతోకూడా ఎంతో ఆపేక్షగా ఉండటం మొదలుపెట్టారు. సీనుమొహం చాటంతే అయింది.

ఇందిరే కరిగిపోయింది. దుర్వార్తడు కాస్సేపు సన్మార్గదల్లే ప్రవర్తించి నప్పుడు అమాయిక హృదయాలకు కలిగే ఆనందానికి సామ్యంలేదు.

ఉదయమే సీనుకూ ఇందిరకూ కాఫీ ఉప్మాలు పెట్టారు. మధ్యాహ్నం సీను అత్తగారు పులిహోర చేసింది. భోజనాల దగ్గిర సీను ఇందిరతో, "పులిహోరచేస్తే మా అత్తగారే చెయ్యాలి. ఇంకెవరు చేసినా నాకు బాగుండదు," అన్నాడు.

"మిగిలిన వంట యావత్తూ మా అమ్మంతబాగా చేస్తానుగాని ఆపులిహోరమటుకు కుదరదు," అన్నది సీను పెళ్లాం.

"అయ్యో! కిందటేడు మా చెల్లెలి కూతురు పెళ్లిలో నేను పులిహోరచేస్తే వంట బ్రాహ్మణు లెల్లికిలాపడ్డారు! మారువడ్డించటానికి లేకపోయింది..." అని సీను అత్తగారు ప్రారంభించింది.

ఇందిరకు పులిహోరలో ఉప్పెక్కువయిందనిపించింది, కాని చాలాబాగా కుదిరిందని ఒప్పుకుంది.

ఆరోజు సాయంకాలం ఇందిర తన దగ్గిర ఉన్నడబ్బు సీనుకు అప్పగించేసింది.

"ఇక ఫర్వాలేదు. నీకాపరం ఇట్లాగే నడిచిపోనీ!" అని సీనుకు సలహా ఇచ్చింది ఇందిర.

సీనుకూడా ఫర్వాలేదని ఒప్పుకున్నాడు.

"అదినీ, ఇకనువు పట్నంవెళ్లిపో...నే చెబుతాగా!" అన్నాడు సీను.

ఇందిరకు ఆశ్చర్యంగానేవుంది. తాను చేసిన ఉపకారం మాత్రం సీను, తాను వెళతా నన్నా పోనివ్వడన్న విశ్వాసంతో ఉన్నది ఇందిర. అదీకాక అతను సుఖపడటం కళ్లారా చూద్దామనే కాంక్షకూడా ఇందిరకు లేకపోలేదు.

"ఏం?" అన్నదిందిర.

"నే చెబుతాగా! ... అ దేమంటిదీ!" అన్నాడు సీను.

"ఎల్లీ కొంపలో అల్లరి జరక్కుండా చూసుకుంటావు కదు!" అన్నది ఇందిర...

"ప్రేమనుదాకా రావు, సీనూ?" అన్నదిందిర.

"వొద్దనుగాని...మా అత్తగారూ నా భార్యా సుబ్బారావు పంతులుగారింటికి ప్రయాణమవుతున్నారు..." అన్నాడు సీను.

బిక్కమొహంతో ఇందిర పట్నంచేరుకుంది.

5

"ఎన్నటికీ ఎవర్నీ నమ్మను... నామీద నిజంగా ప్రేమగలవాడివి నువ్వొక్కడివే కనిపిస్తున్నావు!" అన్నదిందిర నాజట్టు చెరుపుతూ

"నేనా!...ఎబ్బే నాకు ప్రేమంటే ఏమిటో తెలీదు...నాకు ప్రేమలో నమ్మకంకూడాలేదు," అన్నాను భయపడుతూ.

ఇందిరనోట ప్రేమ అనేమాటరాస్తే నా కెర్రిని మాసిపట్టుతూ వచ్చింది.

"అదే నిజమైన ప్రేమకు లక్షణం!" అన్నది ఇందిర. "ఇకనీతో తప్ప ఇంకవ్వరితోనూ స్నేహం చెయ్యను."

"మళ్లా నన్నుకూడా ఇంకో శ్రీనివాసరావును చెయ్యాలని చూస్తున్నావు.. కాని శ్రీనివాసరావు అనాథ, నేను కాను!"

ఈ ముక్క నేను ఇందిరతో అనలేదు. నాలో నేనే అనుకున్నాను

"ప్రాచీనమైనదానినే నిత్య నూతనంగా చేయాలి"

అప్పుడే మననాగరికతను మనం కాపాడుకోగలం

డాక్టరు సి. కున్హన్ రాజా

సంస్కృతమీ కాలానికి పనికిరాదనీ, ఇప్పటి నాగరకతావాంఛల నెరవేర్చలేదనీ ప్రవాదం బలసిపోయింది. కాని నవీననాగరకతకు జన్మస్థానమైన ఐరోపాఖండము గ్రీసు లాటినుభాషలను అలా త్రోసివేయలేదు. ప్రాచీన గ్రీకు లాటిను భాషలతోను, సంప్రదాయాలతోను సంబంధం విడనొట్టుకొనకపోవటంచేతనే ఐరోపా నవీనతతో ఉన్నదని తెలిసికోవాలి. ప్రాచీనమగు సంస్కృతసంబంధం వదలుకొన్న నేటి భారతదేశము మిగిలిన దేశాలకన్న మెనుకనే ఉండవలసి వచ్చింది.

నవీనాదర్శాల నిచ్చినవి

సంస్కృతి గ్రంథాలలో ప్రతిష్ఠింపబడిన ప్రాచీనభారతదేశప్రతిభ ఎప్పటికప్పుడు నూతనంగా కనబడు శక్తికలిగిఉండటమే. ఈ శక్తి సామర్థ్యాదు లుండుటచేతనే ఇతర దేశనాగరకతలకు పట్టినగతి మన దేశనాగరికతకు రాలేదు గ్రీక్ రోమన్ సామ్రాజ్య నాగరికతలు కొద్ది శతాబ్దాలుమాత్రమే ఉండకలిగినవి. నేటికన్న ప్రాచీనములగు చైనా, బాబిలోను, ఈజిప్టుల నాగరకతలుకూడ మాయమైనవి. వీటి కన్నింటికన్న ముందే బయలుదేరిన భారతీయనాగరకత వీటి నన్నింటినీ చూచి మున్న మొన్నటిదాకా బాగా విలస్లింది. ఒకటి రెండు తరములనుంచి మాత్రమే ఈ జ్యోతికి కొంచెము వన్నె తరిగినట్లు కనబడుచున్నది.

నాగరకతా నాశనమును సూచించు లక్షణములు కనబడువేళ లన్నింటిలోను ప్రాచీన నాగరకత ప్రతినిధిగా ఎవరో ఒక మహాపురుషు డావిర్భవించి భారతదేశమునకు ఒక క్రొత్త ఉత్సాహమును తెచ్చి పెట్టుచూనే ఉన్నాడు. ఉదాహరణము లొకటి రెండు చాలు. క్రీస్తుపూర్వము కొన్ని శతాబ్దాలనాడు పాణిని వ్రాసిన వ్యాకరణము నేటిదాకా నవీనంగాను, స్వచ్ఛంగాను ఉన్నది. అంతకు ముందే రచియింపబడ్డ ఉపనిషత్తులుకూడా నవీనాలుగానే ఉన్నవి. ప్రతిశతాబ్దంలోను తత్త్వవేత్తల వి